క్లుప్తంగా

22న 'చీకటిపువ్వు కథలు'పై చర్చావేదిక

తెనాలి: 'ఆహ్వానం' లక్ష్మి సంస్మరణలో పట్టణ సాహితీ, సాంస్కృతిక వేదిక 'భిన్నస్వరాలు' నిర్వహిస్తున్న ప్రతినెలా చర్చా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న ప్రముఖ రచయిత్రి కత్తి పద్మ కథలు 'చీకటి పువ్వు'పై చర్చా వేదికను నిర్వహించనున్నారు. స్థానిక కవిరాజ పార్కులోని వీజీకే భవన్‌లో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సభకు జీఎస్ నాగేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. కథా రచయిత్రి కత్తి పద్మ చర్చను ప్రారంభిస్తారు. సుప్రసిద్ధ రచయిత్రి రమాసుందరి, ప్రజా సాహితి ప్రధాన సంపాదకుడు కొత్తపల్లి రవిబాబు చర్చలో మాట్లాడతారు. ఆహ్వానం లక్ష్మి ఈ ఏడాది ఏప్రిల్ 17న మృతిచెందారు. ఆమెకు నివాళిగా సంవత్సర కాలం ప్రతినెలా ఒక మంచి పుస్తకంపై చర్చా కార్యక్రమం ఏర్పాటుచేస్తోంది.

జూదరుల అరెస్ట్



తెనాలిరూరల్: తెనాలి మండలం తేలప్రోలు గ్రామ శివారులోని డంపింగ్ యార్డు వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.3,650లు, ఐదు సెల్ ఫోన్‌లు, రెండు బైక్‌లు స్వాధీనపర్చుకున్నారు. చట్ట విరుద్ధ కార్యకాలపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

సీఎంకు నూర్‌బాషా, ముస్లిం సంఘాల కృతజ్ఞతలు

గుంటూరు రూరల్: నూర్‌బాషా ముస్లిం కుటుంబాల ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె పీర్‌మహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం అమరావతిరోడ్డు గోరంట్లలోగల సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ షాదితోఫా అమలులో నూర్‌భాషా దూదేకుల ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నూర్ భాషా దూదేకులు కూడా ముస్లిం మైనారిటీలుగా పరిగణించి వారికి కూడా ముస్లింలతో సమానంగా వైఎస్సార్ షాది తోఫా పథకాన్ని (రూ.1,00,000) అమలు జరిగేలా మెమో జారీ చేసిన ముఖ్యమంత్రికి రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు పెద్ద మస్తాన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ డి మస్తానమ్మ, కడప జిల్లా అధ్యక్షుడు రాయల్ బాబు పాల్గొన్నారు.

శాకంబరిగా కన్యకా పరమేశ్వరి



పాత గుంటూరు: ఆర్. అగ్రహారంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం శాకంబరీ అలంకరణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించి విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ నిడమానూరి సురేష్ , సభ్యులు కనమర్లపూడి మారుతి శివ వెంకట సుబ్బారావు, దేవరశెట్టి సురేష్ బాబు, బైసాని ఇందుమతి, కొలిశెట్టి రమాదేవి పర్యవేక్షించారు.

వ్యర్థాలతో పూడుకుపోయిన డ్రెయిన్లు



నెహ్రూనగర్: స్థానిక 11వ లైను న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ రోడ్డును ఆక్రమించుకుని నివాసముంటున్న నాలుగు ఇళ్లను పట్టణ ప్రణాళిక అధికారులు కొద్ది రోజుల కిందట జేసీబీలు, పొక్లెయిన్లతో తొలగించారు. అయితే, వ్యర్థాల్ని శుభ్రం చేయించకపోవడంతో డ్రెయిన్లలో మురుగుపారుదలకు అడ్డంపడి సమస్యగా మారాయి. దోమలు వృద్ధి అవస్థలు పడుతున్నట్లు నివాసితులు వాపోతున్నారు. డ్రెయిన్లను శుభ్రం చేయించాలని కార్పొరేషన్ అధికారులకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. డ్రెయిన్లను శుభ్రం చేయించాలని నివాసితులు కోరుతున్నారు.

సేవా సారథులు వలంటీర్లు

తెనాలిరూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తోంది. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్న సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వలంటీర్లకు వందనం

పథకాలపై అవగాహన..



ప్రభుత్వ పథకాలు, రాయితీలకు సంబంధించిన సమాచారాన్ని మా వలంటీర్ ఎప్పటికప్పుడు మా కుటుంబానికి వివరిస్తున్నారు. వాటి ద్వారా మాకు లబ్ధి చేకూరుస్తున్నారు. ఎప్పుడు ఏ పథకానికి దరఖాస్తు చేసుకోవాలో ఇంటికి వచ్చి చెబుతున్నారు. నేను డ్వాక్రా రుణ మాఫీ జరిగి, లబ్ధి పొందాను.

– లింగిశెట్టి నాగమల్లీశ్వరి, తెనాలి.

ఇంటికే పింఛను..



గతంలో ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి సరిగా తెలిసేది కాదు. వలంటీర్ వ్యవస్థ వచ్చాక ఆ సమస్య తీరింది.గతంలో పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అధికారులు వచ్చే వరకు పడిగాపులు కాసి పింఛన్‌తెచ్చుకోవాల్సి ఉండేది. ఇప్పుడు 1వ తేదీన వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నారు.

– బొల్లెద్దు బసవపున్నమ్మ, తూములూరు.

పథకాలు మా తలుపు తడుతున్నాయి...



కొన్నేళ్ల కిందట ఇంటి స్థలం కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగినా మంజూరు కాలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు మా ఇంటి తలుపుతట్టాయి. అమ్మ ఒడి, ఇంటి స్థలం వంటి పథకాలు వచ్చాయంటే వలంటీర్ చలువే.

– గోగిరెడి స్వాతి, తెనాలి.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం..



వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం. కరోనా కష్టకాలంలో వీరు అందించిన సేవలు మరువలేనివి. రెడ్ జోన్‌లలో సైతం ఎవరికీ ఏ పథకమూ ఆగకుండా అందించారు. వలంటీర్ల వల్లే సక్రమంగా అన్ని పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు.

– పెరగు రమాదేవి, తెనాలి.

ఇంటికొచ్చి..దరఖాస్తు చేయించి..



గతంలో ప్రభుత్వ పథకాలు ఎన్ని ఉన్నాయో మాకు తెలిసేది కావు. వలంటీర్ వ్యవస్థ వచ్చాక ప్రతి పథకం గురించి అవగాహన కల్పిస్తున్నారు. వలంటీర్ మా ఇంటికి వచ్చి ఇంటి స్థలం కోసం దరఖాస్తు పూర్తి చేయించి తీసుకెళ్లారు. వలంటీర్ ద్వారానే ఇంటి స్థలం మంజూరైంది. ప్రభుత్వ పథకాలు పేదలకు చేరవేయడంలో వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి.

– కనపర్తి సుమతి, తూములూరు.

బాలవాటిక పిలుస్తోంది..!

- కేంద్రీయ విద్యాలయాల్లో యూకేజీ ప్రవేశానికి అవకాశం
- తెనాలి, గుంటూరులోని రెండు కేంద్రాలు ఎంపిక
- ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తులు
- ఈ నెల 18న ఆఖరి గడువు



తెనాలిలోని కేంద్రీయ విద్యాలయం

తెనాలిఅర్బన్: న్యూ ఎడ్యుకేషన్ పాలసీ–2020లో భాగంగా కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాల(కేవీ)లో చిన్నారులకు ప్రవేశం కల్పించనుంది. దీనిలో భాగంగా కేవీలలో బాలవాటిక–3లను ఏర్పాటు చేసి, దానిలో ప్రీ ప్రైమరీ(యుకేజీ) తరగతులు నిర్వహించనుంది. అందుకు అవసరమైన అదేశాలు ఇవ్వటంతో పాటు సీట్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రీయ విద్యాలయాల్లో ప్రీ ప్రైమరీ తరగతిని(యుకేజీ) ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించింది. దీనిలో 40 సీట్లు ఉంటాయి. అయిదు సంవత్సరాలు నిండి.. ఆరో ఏట అడుగుపెట్టిన చిన్నారులు అర్హులు. అన్ని రకాల రిజర్వేషన్లు సీట్ల భర్తీలో వర్తిస్తాయి. ప్రీ ప్రైమరీలో ఉత్తీర్ణత సాధించిన వారు నేరుగా 1వ తరగతికి ప్రమోట్ అవుతారు.

జిల్లాలో తెనాలి, గుంటూరు కేవీల్లో...

దేశ వ్యాప్తంగా 450 కేంద్రీయ విద్యాలయాల్లో నూతనంగా బాలవాటిక–3 కేంద్రాలను ప్రారంభించేందుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెండు కేవీలకు అనుమతులు వచ్చాయి. వాటిలో తెనాలి, గుంటూరు సమీపంలోని నల్లపాడు విద్యాలయ షిఫ్ట్–1 ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి వాటిలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి.



కేంద్రీయ విద్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న బాలవాటిక ఫ్లెక్సీ

దరఖాస్తు ఇలా..

కేవీలో దరఖాస్తు చేసుకునేందుకు కేంద్రీయ విద్యాలయ సంఘట ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు అవకాశం కల్పించింది. చిన్నారి మార్చి 31, 2023లోగా అయిదు సంవత్సరాలు నిండి ఆరు సంవత్సరంలో కొనసాగుతూ ఉండాలనే నిబంధన ఉంది. దరఖాస్తుల పరిశీలన 20వ తేదీ నిర్వహించనున్నారు. 28న అర్హుల జాబితా ప్రకటించనున్నారు. 29 నుంచి చిన్నారులకు తరగతులు ప్రారంభించనున్నారు. విద్యా హక్కు చట్టం కింద ఎంపిక ఉంటుంది. పూర్తిగా కేంద్రీయ విద్యాలయ సంఘటన నిబంధనల మేరకు ప్రవేశాలు ఉంటాయి.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

బాలవాటిక కేంద్రాల్లో ప్రవేశాలకు ఇప్పటికే దరఖాస్తులు ఆహ్వానించాం. నిబంధనల మేరకు సీట్లను భర్తీ చేస్తాం. పూర్తిగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ నిబంధనలు పాటిస్తాం. httpr://kvsonlineadmission.kvs.nic.in లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివరాలకు విద్యాలయంలో సంప్రదించాలి.

– కె.శ్రీకాంత్, ప్రిన్సిపల్, కేవీ, తెనాలి.

భగవత్ చింతనతోనే మానవునికి ప్రశాంతత



సభలో మాట్లాడుతున్న రామాంజనేయశర్మ

పాత గుంటూరు: భగవత్ చింతన ద్వారా మానవునికి ప్రశాంతత లభిస్తుందని కోగంటి రంగనాయకి అన్నారు. ఏటీ అగ్రహారంలోని కంచి కామకోటి పీఠ శంకర గాయత్రీ మందిరంలో ఆదివారం కోగంటి అప్పలాచార్యులు అభినందన సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన గాయత్రీ వేద శాస్త్ర పరిషత్ అధ్యక్షుడు రాళ్లబండి జనన వేంకట సత్య రామాంజనేయశర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి వేద పురాణ వ్మాయం పట్టుగొమ్మని, దాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సుమారు 14 సంవత్సరాల నుంచి కోగంటి అప్పలాచార్యులు పురాణ ప్రవచనం చేస్తున్నారని , వారి గళం నుంచి జాలువారిన అమృత వాక్కులు భక్తుల్ని చైతన్య వంతం చేశాయని చెప్పారు. సభలో ఆకెళ్ల మల్లు సోమయాజులు, ముళ్లపూడి సత్యనారాయణ శాస్త్రి, పి.వి. భావన్నారాయణ, నైషధం భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం పౌరాణికులు కోగంటి అప్పలాచార్యులును ఘనంగా సత్కరించారు.

కనుల పండువగా గౌరీ విశ్వేశ్వరుల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పాత గుంటూరు: బ్రాడీపేట రెండో లైనులోని శ్రీ గౌరీ విశ్వేశ్వరాలయంలో స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఆదివారం ఉత్సవమూర్తులకు కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు విశ్వేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణంలో పీటలపై బండి విజయ్, సీతారావమ్మ, పామర్తి వెంకటేశ్వరరావు, కనకదుర్గ దంపతులు కూర్చున్నారు. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ, మల్లికార్జున శర్మ, గిరిధర్, చక్రపాణి పర్యవేక్షించారు.

జీవితాన్ని తీర్చిదిద్దేది చేతిరాత



చేతిరాత నైపుణ్యంలో శిక్షణ ఇస్తున్న ఉప్పాల రామ్మోహనరావు

గుంటూరు ఎడ్యుకేషన్: జీవితాన్ని తీర్చిదిద్దేది చేతిరాత అని ప్రముఖ చేతిరాత నిపుణుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహనరావు పేర్కొన్నారు. చైతన్యపురిలోని విజ్ఞానంద బాలకుటీర్‌లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులకు ఆదివారం చేతిరాత నైపుణ్యంలో శిక్షణ తరగతుల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ 10 వేల మంది ఉపాధ్యాయులతో పాటు లక్ష మంది విద్యార్థుల చేతిరాతను మార్చాలనే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గత రెండేళ్లలో 2000 మంది ఉపాధ్యాయులు, 25వేల మంది విద్యార్థుల చేతిరాతను మార్చినట్లు తెలిపారు. బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ చేతిరాతను చక్కగా మార్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుతో పాటు విజయం దిశగా దారి తీస్తుందని తెలిపారు. చేతిరాతను మెరుగుపరచుకోవడం ద్వారా మానసిక పరమైన మార్పులు సంభవించి, చదువుపై ఏకాగ్రతతో ముందుకు వెళతారని వివరించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల చేతిరాతోని నైపుణ్యాలు, మెలకువలు పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. చేతిరాత బాగున్న వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, తద్వారా ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్. జ్ఞానప్రసూన, ప్రిన్సిపాల్ చిన్నం సాంబశివరావు, ట్రస్ట్ కో–ఆర్డినేటర్ సీహెచ్. రమేష్, శావల్యాపురం ఎంఈవో లలిత కుమారి, శావల్యాపురం జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం బి. విజయలక్ష్మి, ఎల్.ఎ ఫ్.ఎం హెచ్‌ఎం గంగవరపు వెంకాయమ్మ, చేతిరాత సహాయ నిపుణులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పట్నంబజార్: చంద్రమౌళినగర్‌లోని ఓ ఇంటిలో పేకాడుతున్నారన్న సమచారంతో పోలీసులు దాడి చేశారు. 11మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1,11,000తో పాటు 13 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

అవోపా సామాజిక సేవలు ఆదర్శనీయం



గుంటూరు ఎడ్యుకేషన్: పేద వర్గాలకు అవోపా అందిస్తున్న సామాజిక సేవలు ఆదర్శనీయమని గుంటూరు స్పిన్నింగ్ మిల్ మేనేజింగ్ ఎం.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. అరండల్‌పేటలోని ఆర్యవైశ్య అఫీషియల్స్–ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) కార్యాలయంలో ఆదివారం పేదలకు నెలవారీ పెన్షన్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెలా 102 మందికి రూ.400 చొప్పున పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వృద్ధులు, అనాథలకు చేసే సేవ భగవంతునికి చేసినట్లేనని పేర్కొన్నారు. అవోపా రాష్ట్ర అధ్యక్షుడు తటవర్తి రాంబాబు మాట్లాడుతూ ఆగస్టులో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.10 లక్షల ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అనంతరం డాక్టర్ రామలింగేశ్వరరావు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అవోపా గుంటూరు శాఖ అధ్యక్షుడు కె.వి. బ్రహ్మం, కార్యదర్శి వి. రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, సభ్యులు వెంకట్రావు, ఊటుకూరి నాగేశ్వరరావు, కంచర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చింపిన ఘటనపై కేసు నమోదు

గుంటూరు రూరల్: అర్ధరాత్రి సమయంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపిన ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు జొన్నలగడ్డ గ్రామంలో గ్రామ శివారులో ఉన్న గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపారని, తలుపులు సైతం పగలగొట్టే ప్రయత్నం చేశారని గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కొండముదిలో 12 ఎకరాల పశుగ్రాసం దగ్ధం



చేబ్రోలు: పొన్నూరు మండలం కొండముది దళితవాడలో ఆదివారం 12 ఎకరాల్లో పశుగ్రాసం కాలి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో రూ. లక్షన్నర వరకు నష్టం జరిగింది. కొండముది గ్రామానికి చెందిన కొండముది రాబర్ట్‌కు చెందిన తొమ్మిది ఎకరాల గడ్డివామి, కొమ్మూరి పాల్ చెందిన మూడు ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. మూడు నెలల క్రితం మూల్పూరు చంద్రయ్యకు చెందిన ఎనిమిది ఎకరాల గడ్డివామి తగలబడింది. గ్రామంలో ఆదివారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాల ఆవిష్కరణ సభ జరుగుతున్న సమయంలో గడ్డివాములు దగ్ధమవుతున్న విషయాన్ని తెలుసుకుని బాపట్ల పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలను వారిని అడిగి తెలుసుకున్నారు. గడ్డివాములు తగలబడటానికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే కిలారి పోలీసులను ఆదేశించారు. ఆదేశించారు.

ఆర్యవైశ్య సంఘం సేవలు అభినందనీయం

ఉచిత వైద్యశిబిరం ప్రారంభంలో ఎమ్మెల్యే శివకుమార్



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: పట్టణ ఆర్యవైశ్య సంఘం చేపడుతున్న సమాజ సేవ అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. విద్య, వైద్యం, క్రీడా రంగాల్లో ఆర్యవైశ్య సంఘం అవసరమైన సేవలను అందిస్తోందని చెప్పారు. తన సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. పట్టణ ఆర్య వైశ్య సంఘం, అనుబంధ సంఘాల సహకారంతో స్థానిక బోసు రోడ్డులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణంలోని శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటైన శిబిరాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. వ్యాపారాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ సంఘీయులకే కాకుండా వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఉపయోగపడటం గొప్ప విషయమన్నారు. శ్రీచక్ర హాస్పిటల్ ఎండీ కమ్మెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ స్పెషలిస్టు డాక్టర్లు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. 300 మందికి వైద్యసేవలను అందించారు. ఆర్యవైశ్య ప్రముఖులను సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘాల కో–ఆర్డినేటర్ మద్దాళి శేషాచలం, జవ్వాజి వెంకట కృష్ణారావు మాట్లాడారు. వుప్పల వరదరాజులు, ఆతుకూరి పూర్ణచంద్రరావు, మువ్వల శ్రీనివారావు గుప్త, కొల్లా గురునాథగుప్త, తూనుగుంట్ల సుబ్బారావు, సీవీ రమణ, గొడవర్తి సాయి హరేరామ్, కొత్త రామారావు, నూకల వెంకట భాష్కర్, కేఎల్‌వీ కిషోర్, మద్ది రామకోటేశ్వరరావు, అచ్యుత సాంబశివరావు పర్యవేక్షించారు.

హాస్పిటల్ పరిశుభ్రత అందరి బాధ్యత

సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్



భోజనశాల పరిశీలనలో వైద్యులు కిరణ్ కుమార్, శ్రావణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజిని

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో పారిశుధ్య సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే పరిశుభ్రత లోపిస్తోందని సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం రోగుల సహాయకులు వేచి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ వాతావరణం పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా ఉన్నా పరిసరాలు మాత్రం అపరిశుభ్రంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగుల సహాయకుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల షెడ్డులో కోవిడ్ పీపీ కిట్లు ఉండటాన్ని గుర్తించారు. వాటిని అక్కడ నుంచి వేరే చోటకు తరలించాలని ఫార్మాసిస్టుల్ని ఆదేశించారు. తనిఖీల్లో సూపరింటెండెంట్ వెంట అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రావణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె. ఆశాసజిని ఉన్నారు.

జీజీహెచ్‌లో వైద్య సేవలు భేష్

జీజీహెచ్‌లో వైద్య సేవలు బాగున్నాయని విశ్రాంత డీఎంహెచ్‌ఓ డాక్టర్ పరశురామయ్య అన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో ఆపరేషన్ చేయించుకుని ఐసీయూలో లో చికిత్స పొందుతున్న ఆయన్ను ఆదివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పలకరించారు. డాక్టర్ పరశురామయ్య మాట్లాడుతూ డాక్టర్ కిరణ్ కుమార్‌పై ఉన్న నమ్మకం తో జీజీహెచ్‌లో ఆపరేషన్ చేయించుకున్నట్లు వెల్లడించారు. ఐసీయూలో అన్నీ సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.

రేడియాలజీ టెక్నీషియన్స్ సమస్యలపై వినతి

కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ రేడియోలాజికల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నేతలు సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌ను కలసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. డీఎంఈ దృష్టికి సమస్యల్ని తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని డాక్టర్ కిరణ్‌కుమార్ హామీ ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. రవీంద్ర, కార్యదర్శి బి. మణిబాబు, జాయింట్ సెక్రటరీ ఎం. షకీన్‌బాబు, జిల్లా అధ్యక్షుడు వై. వరుణ్‌ప్రకాష్, జె. హరినాథ్, వై.వి. చారి ఉన్నారు.